

కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకున్నది లేదు. ఆ రెండు పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దివ్యాంగులకు అందజేస్తున్న పింఛన్లే ఇందుకు నిదర్శనం. మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో దివ్యాంగులకు రూ.600 నుంచి రూ.1,000 విదిల్చుతున్నారు. దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ల స్కీంను ప్రవేశపెట్టింది. నెలకు రూ. 3,016గా ఉన్న మొత్తాన్ని ఇటీవలే రూ. 4,016కు పెంచారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5,16,890 మంది దివ్యాంగులకు పింఛన్ అందజేస్తున్నది. దీని కోసం బీఆర్ఎస్ సర్కారు ఏటా రూ. 2,400 కోట్లు ఖర్చు చేస్తున్నది.

## ముందుకు పోదామా! ఎన్కకా!!

### దేవుడు శాపమిచ్చాడు.. సీఎం వరమయ్యాడు..

**పుట్టుకతోనే** నేను వికలాంగుడిని. గత ప్రభుత్వాలు ఇచ్చిన పింఛన్లు ఎందుకూ సరిపోలేదు. ఆ పైసలు తీసుకున్నప్పుడల్లా మా మీద ఇంత చిన్నచూపు ఎందుకు? అనిపిస్తుండే! ఆనాటి పాలకులు మా పట్ల ఎందుకూ కొరగానివారన్నట్టుగా వ్యవహరిస్తుండే! తరాలుగా అవహేళనలు ఎదుర్కొన్న మాకు సీఎం కేసీఆర్ భరోసానిచ్చాడు. ఒక్కమాటలో చెప్పాలంటే దేవుడు శాపమిస్తే.. కేసీఆర్ మాకు వరమయ్యాడు. తెలంగాణ వచ్చాక మా బతుకులు మారాయి. రూ.3,016 పింఛన్ ఇచ్చి ఎవరి మీదా ఆధారపకుండా చేశాడు. పింఛన్‌ను రూ.4,016కు పెంచి తన గొప్ప మనసును చాటుకున్నాడు. మాలో ఆత్మవిశ్వాసం నింపి సమాజంలో సగర్వంగా జీవించేలా చేశారు. 2019లో సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి హరీశ్‌రావు నాకు ట్రై స్కూటీ అందజేసి నా కష్టాన్ని తీర్చాడు. ప్రభుత్వాలు అండగా ఉంటే దివ్యాంగులు సైతం ముందుకు సాగుతారు. మాకు తోడ్పాటు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

- గూడ రాజిరెడ్డి, ఇమాంబాద్, సిద్దిపేట జిల్లా



హైదరాబాద్ | సోమవారం 27 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

3

1

# తెలంగాణ జైత్రయాత్ర 2023


www.ntnews.com



### 58 ఏండ్లు గోస పడ్డం

ఫజల్ అలీ కమిషన్ సిఫారసులను తుంగలో తొక్కి, వద్దని మొత్తుకొన్నా వినకుండా ఉన్న తెలంగాణను జబర్దస్తీగా తీసుకుపోయి ఆంధ్రాలో కలిపింది ఈ కాంగ్రెస్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే ఈ కాంగ్రెస్ పార్టీ. ఫలితంగా 58 ఏండ్లు గోస పడ్డం. ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన 1969 ఉద్యమంలో 400 మంది పిల్లలను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీ.

- కేసీఆర్



# 1969 కాంగ్రెస్ మారణహోమం

## పోలీసుల కాల్పులకు బలైన ఉద్యమకారులు 400 మంది

*విశాలాంధ్ర నినాదంతో కలిసుందామన్నారు. కలిశాక... పెద్దమనుషుల ఒప్పందాలు చెల్లవంటూ కాంగ్రెస్ వినిపించిన ఆరోవేలు కథ విన్నప్పుడే ఆ పార్టీ 'చేయి'చ్చిందని అర్థమైపోయింది. మన కొలువులు లాక్కున్నప్పుడే కాంగ్రెస్ కుట్ర తెలిసిపోయింది. మన నిధులు మళ్లించినప్పుడే కాంగ్రెస్‌ది బందిపోటు ప్రభుత్వమని నిర్ధారణ అయింది. మన నీళ్లు ఎత్తుకపోయినప్పుడే అది దొంగల పార్టీ అని తేలిపోయింది. వెరసి, కాంగ్రెస్ దమననీతి 1969 ఉద్యమానికి కారణమైంది.*

... నాగవర్ధన్ రాయల

**తెలంగాణ సమాజం అంతా ఒక్కటైంది. 'మా తెలంగాణ మాక్కావాలె' అని నినదించింది. ఉద్యమ అణచివేతకు 1952లో ప్రయోగించిన దండోపాయాన్ని ఎంచుకున్నది కాంగ్రెస్. పోరుబాటలో నిలిచిన తెలంగాణ బిడ్డలపై కత్తిగట్టింది. ఒక్కొక్కరినీ వెంటాడింది..మూకుమ్మడిగా వేటాడింది. లాఠీలతో విరుచుకుపడింది. 'జై తెలంగాణ' అన్న గొంతుకలను తూటాలతో తూట్లు పొడిచింది. మారణ హోమానికి పాల్పడి 400 మందిని బలి తీసుకున్నది. అమరుల చితిమంటల్లో కాంగ్రెస్ నేతల 'చేతులు' చలి కాచుకున్నాయి. మరోసారి తన అసలు నైజాన్ని బయటపెడుతూ తెలంగాణకు తీరని ద్రోహం చేసింది.**


**ఆంధ్ర రాష్ట్రాన్ని** తెలంగాణతో కలిపి 1956లో ఆంధ్రప్రదేశ్‌గా ఆవిర్భవింపజేసిన తీరు ఒక చారిత్రక తప్పిదం! పైగా విలీన సమయంలో చేసిన వాగ్దానాలను కాంగ్రెస్ విస్మరించడం 1969 ఉద్యమానికి నాంది పలికింది. కాసు బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేస్తున్న ద్రోహాన్ని ఎండగడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోకి విద్యార్థులు అడుగుపెట్టారు. ఖమ్మం నుంచి మొదలైన పోరాటం.. తెలంగాణ అంతా విస్తరించింది. మనబిడ్డల పాలికేకకు బెదిరిన కాంగ్రెస్.. ఉద్యమకారులపై బందూకులతో తెగబడింది.

### బడి పిల్లలపైనా కాల్పులు

- తెలంగాణ ఉద్యమంపై ఉక్కుపాదం
- నిరసనకారులపై నిర్దయగా కాల్పులు
- సామాన్యులపైనా పోలీసుల దాడులు
- ఢిల్లీ కనుసన్నల్లోనే నిర్బంధమన్న కాసు

### నెత్తుటి తిలకం దిద్దుకుని..

ఖమ్మం పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో బి.ఎ. చదువుతున్న అన్నాబత్తుల రవీంద్రనాథ్ 1969 జనవరి 8న ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు. ఆ రోజు ఖమ్మం పట్టణంలో విద్యార్థులు పెద్ద ఊరేగింపు తీశారు. బొటనవేలుని బ్లేడ్‌తో కోసుకుని విద్యార్థులు రక్త తిలకాలు దిద్దుకున్నారు. దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఊరేగింపులు జరిగాయి. ఉద్యమం ఊపందుకున్నది. ప్రత్యేక ఒప్పందాలు కాదు.. ప్రత్యేక రాష్ట్రమే కావాలని యావత్ తెలంగాణ దీక్షబూనింది. కొత్తగూడెంలో రాజుకుని ఖమ్మంలో ఉధృతమైన తెలంగాణ ఉద్యమం ఆంధ్రాపాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. వెనువెంటనే అన్ని పార్టీలు స్పందించాయి. ముఖ్యమంత్రి ఇంట్లో అఖిలపక్ష సమావేశం, పెద్ద మనుషుల ఒప్పందం అమలుకోసం 'ఆల్ పార్టీ అగ్రిమెంట్', జీవో నంబర్ 36 జారీ జరిగిపోయాయి.



రవీంద్రనాథ్

### శంషాబాద్.. విద్యార్థులపై పేలిన తూటా

జీవో నంబర్ 36కు పెద్ద మనుషుల ఒప్పందానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థుల సందేహం. జనవరి 19న ఆమోదించిన జీవో నంబర్ 36 మీద పెట్టిన సంతకం ఆరకముందే, జనవరి 20న శంషాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర ఆందోళన చేస్తున్న పాఠశాల విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరిపారు. 12 నుంచి 16 ఏండ్ల మధ్య వయసున్న ఆరుగురు పిల్లలు ఈ కాల్పుల్లో గాయపడ్డారు. ఈ కాల్పులను నిరసిస్తూ తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఆందోళన చేపట్టారు. పలు రైళ్లు ధ్వంసమయ్యాయి.

### నిజాం కళాశాలపై పోలీస్ దాడి

హైదరాబాద్, నిజాం కళాశాలలోకి చొరబడిన పోలీసులు తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులను చావబాదారు. అడ్డుచెప్పిన కళాశాల సిబ్బందిని కూడా వదిలిపెట్టలేదు. ప్రతిఘటించిన విద్యార్థులపై పోలీసులు 26 సార్లు బాష్పవాయుగోళాలను ప్రయోగించారు. అదే రోజు సైఫాబాద్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్, సికింద్రాబాద్ యూనివర్సిటీ కాలేజీల విద్యార్థులపై లాఠీఛార్జ్ చేశారు.

### కల్లలైన కాంగ్రెస్ కలలు

ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి ఉద్యమాన్ని నీరుగార్చేందుకు విద్యార్థి నేతలపై ఒత్తిడి తెచ్చారు. కానీ వారు వెనక్కి తగ్గలేదు. ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు పొడిగించింది. ఆమరణ దీక్ష చేస్తున్న రవీంద్రనాథ్ తండ్రిపై ఒత్తిడి చేసి, జలగం వెంగళరావు దీక్ష విరమింపజేశాడు. ఇంతటితో విద్యార్థి ఉద్యమం చల్లారిపోతుందని కాంగ్రెస్ పెద్దలు కలలుగన్నారు. కానీ, తెలంగాణ పోరు పట్టణాల నుంచి గ్రామాలకూ విస్తరించింది.

### పాల్వంచ.. నిరుద్యోగులపై కాల్పులు

కేటీపీఎస్‌లో అక్రమంగా ఉద్యోగాలు పొందిన స్థానికేతరులను తొలగించాలని 12 రోజుల పాటు పోటు కృష్ణమూర్తి నిరశన కొనసాగించాడు. దీక్షకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న వారిపై జనవరి 21న పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఆ తర్వాత కాల్పులు జరిపారు.

### జహీరాబాద్..

ప్రత్యేక తెలంగాణ కోరుతూ ధర్మపోరాటం చేస్తున్న విద్యార్థులపై జనవరి 21న పోలీసులు దాడి చేశారు. ఆ సమయంలో విద్యార్థులపై పోలీస్ ఇన్‌స్పెక్టర్ తుపాకీతో కాల్పులు జరిపాడు.

### సదాశివపేట..

స్థానిక హైస్కూల్ విద్యార్థులు జనవరి 24న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను ఘెరావ్ చేశారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో విద్యార్థులు గాయపడ్డారు. వారిలో శంకర్, కృష్ణ.. గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ కాల్పులను నిరసిస్తూ ఖమ్మంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. అప్పటి మంత్రి జలగం వెంగళరావు ద్రోహ పూరితంగా దీక్షలు విరమింపజేయటాన్ని నిరసించిన ఉద్యమకారులు మంత్రులకు గాజులు పంపారు.





### కనిపిస్తే కాల్చివేస్తాం

తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. కాసు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు ముప్పు ఉందనే నెపంతో కనిపిస్తే కాల్చివేయాలని జనవరి 30న పోలీసులను ఆదేశించింది. అయినా వెరవకుండా వరంగల్‌లో విద్యారులు ర్యాలీ చేశారు. ప్రదర్శనను అడ్డగించిన పోలీసులు లాఠీలతో విరుచుకుపడ్డారు. అయినా విద్యార్థులు తగ్గకపోవడంతో బందూకులతో తూటాలు పేల్చారు. పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడ్డారు.

### గజ్వేల్ కాల్పుల్లో విద్యార్థి మృతి

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉద్యోగాన్ని అక్రమంగా పొందిన ఓ అధికారి 24 గంటల్లోగా వెళ్లిపోవాలని యువకులు ధర్నా చేపట్టారు. నిరసనకారులపై పోలీసులు కాల్పులు జరపగా నరసింహ అనే విద్యార్థి మరణించాడు. మరికొంతమంది గాయపడ్డారు. తప్పును కప్పిపుచ్చుకునేందుకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీస్‌కు నిప్పుపెడుతుంటే కాల్పులు జరిపామని పోలీసులు వాదించారు.

### కోదాడలో..

ఆంధ్రులపై దాడులు చేస్తున్నారని పత్రికలు పుకార్లు పుట్టించాయి. తెలంగాణ వాళ్లపై.. మిగతా 13వ పేజీలో

## పనిమంతుడు ఎవరు?



### ఎనిమిదేండ్లలో 20 శాతమే

2006లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి కాంగ్రెస్ శంకుస్థాపన చేసింది. 2009 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో 2014 నాటికి 20 శాతం పనులు కూడా పూర్తికాలేదు.



### రెండేండ్లలో సంపూర్ణం

అధికారంలోకి రాగానే కేసీఆర్ ప్రభుత్వం మిడ్ మానేరు ప్రాజెక్టు పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం రెండేండ్లలోనే నిర్మాణం పూర్తి చేసింది. 2019 నుంచి గోదావరి జలాలతో మిడ్ మానేరు నిండుకుండలా తొణికిసలాడుతున్నది.

### థౌజండ్ వాలా..

